కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నన్నపునేని నరేందర్

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

కరీమాబాద్, అక్టోబ 6: వరంగల్ 41వ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వ ర్యంలో ఆదివారం కాంగ్రెస్ నుంచి బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి మాజీ నరేందర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపు నేని మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటా నని భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఫకీర్, ఖాజాపాషా, సల్మాన్, హమీద్, సమీర్, సలీం, అఫ్సర్, ఆషిఫ్, రమేశ్, ప్రవీణ్, శ్రీను, హరి, విఘ్నేశ్, దేవేందర్, శైలజ, కావేరి, స్వరూప, శ్రావణి, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో 41వ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

'బోయినపల్లి'ని కలిసిన బీఆర్‌ఎస్ నేతలు

వర్ధన్నపేట, అక్టోబర్ 6: మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్య క్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను బీఆ ర్‌ఎస్ నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ఆయన స్వగృహానికి మండలానికి చెందిన బీఆర్ ఎస్ నేతలు కంజర్ల రవికుమార్, బోయిన పల్లి సోమేశ్వర్‌రావు, బొచ్చు జ్యోతి తదిత రులు కలిసి మండలంలో నెలకొన్న సమ స్యలపై ఆయనకు వివరించారు. బీఆర్ ఎస్, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌పై ప్రజ లకు ఎంతో విశ్వాసం ఉందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన తప్పుడు హామీల కారణంగా ప్రజలు ఆ పార్టీకి ఓట్లు వేశారన్నారు. పార్టీ నాయకులు, కార్యక ర్తలు ధైర్యంగా ఉండాలని బోయినపల్లి కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు బొచ్చు యాద గిరి, కందుగుల నర్సయ్య, చందు సాయి లు, ఏకాంబ్రం, మహేశ్ పాల్గొన్నారు.

చెన్నారం గౌడ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

చెన్నారం గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట, అక్టోబర్ 6: చెన్నారంలో గౌడ సంఘం నూతన కమిటీని ఆదివారం సంఘం పెద్దలు కత్తి నరేందర్, కత్తి మల్లే శం, ఇలాసాగరపు రాజయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా జనగాం చిన్నయ్య, ఉపా ధ్యక్షుడిగా కత్తి రాజు, కార్యదర్శిగా కల్లెపు రాజు, సభ్యులుగా జనగాం ఎల్లాగౌడ్, మడూరి సమ్మయ్య, కత్తి ఎల్లాగౌడ్, ముని గాల రాజు, పాలకుర్తి రమేశ్, బండి రమేశ్, కె.కుమారస్వామి, నర్మెట నరేందర్ ఎన్ని కయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కత్తి చిరంజీవి, కత్తి ఓదెలు, చీకటి రాములు, జె.యాదగిరి, వెంకటేశ్, అనిల్, కత్తి రాజు, సుధాకర్, శ్రీనివాస్, రాంచందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

HOUSE FOR SALE

★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-000

BUSINESS OFFER

★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఖిలావరంగల్: శివనగర్‌లో దుర్గామాతను కరెన్సీ నోట్లతో అలంకరించిన భక్తులు

అమ్మవారికి పూజలు చేస్తున్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కాశీబుగ్గ: దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

దుర్గామాతకు విశేష పూజలు

- వివిధ రూపాల్లో అమ్మవారు
- శివనగర్‌లో కరెన్సీతో అలంకరణ

ఖిలావరంగల్/గిర్మాజీపేట/ఖానాపురం/గీసుగొండ /నెక్కొండ/కాశీబుగ్గ/నర్సంపేటరూరల్, అక్టోబర్ 6: దేవీ శరనవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఇందులో భాగంగా ఆదివారం దుర్గామాతను భక్తులు వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ శివనగర్‌లోని సీతారామచం

నెక్కొండ: రామలింగేశ్వరాలయంలో..

ద్రస్వామి దేవస్థానంలో కొలువై న శ్రీలితాదేవిని కరెన్సీ నోట్లతో అలంకరించి లక్ష్మీ పూజ నిర్వహించారు. శివన గర్‌లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కలకొండ అభినాష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ స్టేషన్ రోడ్‌లోని కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం (ఆకారపు వారి గుడి)లో కాశీవిశాలాక్షి అమ్మవారు అన్నపూర్ణాదే విగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రదోషవేళ చతుషష్టిపూజ చేసి, పంచహారతులు మంత్రపుష్పం సమర్పించారు. ఖానాపురం మండలకేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో అమ్మవారిని లలితా త్రిపుర సుంద రీదేవిగా అలంకరించారు. అర్చకుడు శివప్రసాదశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద బొల్లం శివకుమార్ అన్నదానం చేశారు. అనంతరం దుర్గామాతకు పట్టువస్త్రాలు, పూలు, పండ్లు సమర్పిం చారు. నెక్కొండ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గామాతను నాలుగో రోజు భక్తులు మీనాక్షి రూపంలో కొలిచారు. అర్చకుడు బి.వి.ఎస్.శాస్త్రి, వేద జ్యోతిష్య పండితుడు శ్రావణ్‌శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు చేశారు. కాశీబుగ్గలోని వివేకానందకాలనీలో నిర్వాహ కుడు ఊరటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, ద్వారకపేట, సర్వాపురం, మాదన్నపేట, లక్నేపల్లి, ముత్తోజిపేట, భాంజీపేట, రాజుపేటలో దుర్గా మాతకు భక్తులు నియమనిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

వివాహిత ఆత్మహత్య

గీసుగొండ, అక్టోబర్ 6: అప్పుల బాధ భరించ లేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో జరిగింది. సీఐ బాబులాల్ కథనం ప్రకారం.. ఆత్మకూరు మండలం నీరుకుళ్లకు చెందిన మునగాని కల్యాణి(31) తన భర్త మునగాని నాగరాజుతో కలిసి కొంతకాలంగా ధర్మారంలో ఉంటోంది. నాగ రాజు గొర్రెకుంట ఇండస్ట్రియల్‌లో హమాలీగా పని చేస్తున్నాడు. కొన్నాళ్ల నుంచి అతడు తాగుడుకు బానిసై పనులకు వెళ్లడం లేదు. కల్యాణి కూలి పనులు చేస్తేనే కుటుంబం గడుస్తున్నది. ఈ క్రమంలో ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకుంది. మృతురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలి పారు. కల్యాణికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఖిలావరంగల్, అక్టోబర్ 6: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఆదివారం ముగ్గురు గాయపడి నట్లు పోలీసులు తెలిపారు. రామన్నపేట ఓఎస్‌నగ ర్‌కు చెందిన కొండ్రా రాజు, తిమ్మాపూర్‌నకు చెందిన బండి మల్లయ్య మామునూరు నుంచి వరంగల్‌కు వస్తున్నారు. ఫోర్డుకు వస్తున్న జాటోత్ మధు ఆటోను అతివేగంగా నడిపి బైక్‌ను ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. వారిని ఎంజీఎం దవాఖానకు తరలిం చారు. అలాగే, సంగెం మండలం ఆశాలపల్లికి చెందిన నాసం భానుప్రకాశ్ హనుమకొండ నుంచి ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. ఉర్సు బైపాస్ రోడ్డులో కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అంతే కాకుండా ఉర్సుకు చెందిన సుల్తాన్ పర్వీన్ తన భర్తతో కలిసి సోదరుడు బియాబానిపై దాడి చేయగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చరిత్రలో నిలిచిన తెలంగాణ పోరాటం

నర్సంపేట, అక్టోబర్ 6: దేశ స్వాతంత్ర్యోద్యమం తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం చరిత్రలో నిలి చిపోతుందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. నర్సంపే టలో ఆదివారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సద స్సుకు ఆయన హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులర్పిం చారు. అలాగే, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని గుర్తుచేశారు. దేశంలో ఏ రాష్ట్ర సాధనకు కూడా ఇంత పెద్ద ఉద్యమం జరగలేదన్నారు. తెలంగాణ ప్రజలు ఏకతాటి పైకి వచ్చి ఉద్యమించారని, నర్సంపేట వంటి పలు ప్రాంతాల్లో 736 రోజులపాటు దీక్షలు నిర్వహించారని గుర్తుచేశారు. ఉద్యమకారుల పాత్ర మరువలేదని, ఉద్య మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వాలు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావే శంలో జేఏసీ నాయకుడు అంబటి శ్రీనివాస్, ప్రొఫెసర్లు వెంకటనారాయణ, రమ, మల్లేశం, గుడిపూడి అరుణ, కల్లెపెల్లి ప్రణయదీప్‌మాదిగ, డాక్టర్ వీఎంజయుడు, జగ న్మోహన్‌రెడ్డి, జావిద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

బీసీ కులగణన చేపట్టాలి

నర్సంపేట/దుగ్గొండి: రాష్ట్రంలో బీసీ కులగణన చేప ట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఇన్‌చార్జి సోల్తి సారయ్యగౌడ్ కోరారు. కోదండరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాష ప్రకారం 50 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అలాగే, మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాషుక్ కోరారు. అలాగే, ఎమ్మెల్సీ కోదండరాంను జేఏసీ దుగ్గొండి మండల ఉద్య మకారులు గిర్నిబావిలో సన్మానించారు.

'ఎస్సై శ్రీను మరణానికి ఎస్పీ బాధ్యత వహించాలి'

మాట్లాడుతున్న జీలకర్ర శ్రీనివాస్

నర్సంపేట, అక్టోబర్ 6: దళిత ఎస్సై శ్రీరాముల శ్రీను మరణానికి భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ బాధ్యత వహించా లని విముక్తి చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జీలకర్ర శ్రీనివాస్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆలిండియా కన్వీనర్, బండారి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీరాములు మరణంపై ఆదివారం నర్సంపేటలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యులైన కానిస్టేబుళ్లను రక్షించేందుకు భద్రాద్రి కొత్త గూడెం ఎస్పీ శతవిధాలా ప్రయత్నం చేస్తున్నా రని ఆరోపించారు. అందులో భాగంగానే వారికి ముందస్తు బెయిల్ వచ్చిందన్నారు. హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిన్‌ను వెంటనే రద్దు చేయా లని కోరారు. కార్యక్రమంలో నాయకులు పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన, ట్రైబల్ జేఏసీ నాయకులు ఉదయ్‌సింగ్, మల్లేశ్, వీర్ల సాగర్, మేకల రాజు, సుధమల్ల అశోక్, చక్రవర్తి, స్వామి, గౌరయ్య పాల్గొన్నారు.

నర్సంపేటలో భారీ వర్షం

నర్సంపేట/నర్సంపేటరూరల్, అక్టోబర్ 6: నర్సంపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం గంటపాటు భారీ వర్షం కురిసింది. దీంతో దేవీ నవరాత్రోత్సవాలకు ఏర్పాటు చేసిన రంగురం గుల ఆర్చీలు కూలిపోయాయి. వర్షం ధాటికి ప్రజలు ఇబ్బంది పడ్డారు. నాలుగు రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు ఉపశమనం పొందారు. పంటలకు జీవం పోసి నట్లయింది. అలాగే, నర్సంపేట–మల్లంపల్లి 365 జాతీయ రహదారికి ఇరువైపులా ముత్తో జిపేట, ఆకులతండా, ఇటుకాలపల్లిలో ఆరబో సిన మక్కలు తడిసిపోయాయి.

నర్సంపేటలో కూలిపోయిన తాత్కాలిక ఆర్చి


కాశీబుగ్గ: పగలే వెలుగుతున్న వీధిలైట్


కరీమాబాద్‌లో ప్రధాన రహదారిపై వెలగని సెంట్రల్ లైటింగ్

పగలు వెలుగులు.. రాత్రి అంధకారం

కాశీబుగ్గ/కరీమాబాద్, అక్టోబర్ 6: గ్రేటర్ వరంగల్‌లోని 20వ డివిజన్‌లో వీధిలైట్ల పరిస్థితి వింతగా మారింది. రాత్రి సమయంలో వెలగడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఉదయం నుం చి సాయంత్రం వరకు లైట్లు వెలుగుతున్నాయి. చీకటి సమయంలో మాత్రం వెలగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేషన్ అధికా రులు స్పందించి రాత్రి వేళల్లో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, కరీమాబాద్‌లోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదు. నిత్యం వందలాది వాహనాలతోపాటు పండుగ పూట కుటుంబ సమేతంగా షాపింగ్‌కు వెళ్లివచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు.

పీఆర్టీయూ టీఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా రమేశ్

వర్ధన్నపేట, అక్టోబర్ 6: పీఆర్టీయూ టీఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తాటిపాముల రమేశ్ ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం ప్రతినిధులు, సభ్యులకు రమేశ్ ధన్యవాదాలు తెలిపారు. రమేశ్‌ను పలువురు అభినందించారు.

30న నరకాసురవధ

కరీమాబాద్, అక్టోబర్ 6: దీపావళి పర్వదినాన్ని పురస్కరించు కొని ఈ నెల 30న నరకాసురవధ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని, ఏర్పా ట్లకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

మచ్చాపురంలో క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

ఆర్‌ఎంపీ, పీఎంపీపై కేసు నమోదు

గీసుగొండ, అక్టోబర్ 6: మండలంలోని ఎలుకుర్తి, మచ్చాపు రంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తెలంగాణ వైద్య మండలి అధికారులు, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ నరేశ్‌కుమార్, హెచ్‌ఆర్‌డీఏ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి బృందం ఆదివారం తనిఖీలు చేసింది. అనుమతులు లేకుండా ప్రజలకు స్టెరా యిడ్స్, యాంటిబయోటిక్ ఇస్తున్నట్లు గుర్తించి ఆర్‌ఎంపీ, పీఎంపీలు కైలాసం, మధుకుమార్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, కైలాసం పరారైనట్లు తెలిపారు.

భక్తులు సహకరించాలి : సీఐ

మట్టెవాడ, అక్టోబర్ 6: వరంగల్‌లోని భద్రకాళి ఆలయానికి తర లివచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని మట్టెవాడ సీఐ గోపి కోరారు. భద్రకాళి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీదుగా లేదా భద్ర కాళి ఆలయ ప్రధాన ఆర్చి ముఖద్వారం మీదుగా వచ్చే భక్తులు జ్ఞాన సరస్వతి ఆలయ ఆర్చి ఎదురుగా రోడ్డు నుంచి భద్రకాళి ఆలయం ఎదురుగా ఉన్న పార్కింగ్‌లోకి చేరుకోవాలని సూచించారు.


రోడ్డు ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్న సీఐ గోపి

రావణవధకు ఏర్పాట్లు

కరీమాబాద్, అక్టోబర్: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో ఈ నెల 12న రావ ణవధకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసున్నది. సాంస్కృతిక కార్యక్ర మాలు చేపట్టడంతోపాటు పటాకులు కాల్చే కార్యక్రమం కనులపం డుగలా సాగనుంది. ఈ సందర్భంగా ఆదివారం ఉత్సవ సమితి అధ్య క్షుడు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఏటా పలు ఇబ్బందులు తలె త్తుతున్నాయని, దాతలు మరింతగా సహకరిస్తే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణా కర్ మాట్లాడుతూ దసరా వేడుకలకు కలిసికట్టుగా పనులు చేస్తున్నా మని, పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు.

కరాటేలో విద్యార్థులకు అభినందనలు

నర్సంపేట, అక్టోబర్ 6: పట్టణంలోని గ్లోబల్ షటోఖాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మణికొండలో ఆది వారం క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేటకు చెందిన కరాటే మాస్టర్స్ జానీ, శ్రీనాథ్ సెల్ఫ్ డిఫెన్స్ అండ్ ట్రేనింగ్ క్యాంపులో పాల్గొన్నారు. వెపన్స్, సీనియర్ బ్లాక్ బెల్ట్ కటాస్, వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చడంతో వీరిని అసోసియేషన్ వ్యవస్థాప కుడు పొన్నం వెంకటేశ్వర్లు అభినందించారు. కార్యక్రమంలో పాన గంటి రమేశ్, నవీన్‌రావు పాల్గొన్నారు.

రేపు సహస్ర కమల యుక్త కుంకుమార్చన

పర్వతగిరి, అక్టోబర్ 6: కల్లెడలోని భూనీలా సమేత ప్రసన్న కొలను వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 8న సహస్ర కమల యుక్త కుంకుమార్చన పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. శ్రీక్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం భాద్రపద శుద్ధపంచమి మంగళవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమంలో మహిళలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామ మనోహర్

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

కాశీబుగ్గ, అక్టోబర్ 6: స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కాశీబుగ్గ యూనిట్ సమావేశం ఆదివారం కాశీబుగ్గలో అధ్యక్షుడు తుమ్మ వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజయ్య, సదానందం, మదార్ సాహెబ్, రత్నం, డేనియల్, కుమారస్వామి, భిక్షపతి, పరశురాములు, మధు సూదన్‌రావు, లింగాల రఘుపతి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆటోకు ఫ్లెక్సీ కట్టి ప్రచారం చేస్తున్న పోలీసులు

గిర్మాజీపేట, అక్టోబర్ 6: సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు సొంతూరు, బంధువుల ఇంటికి వెళ్లే నగర ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలని ఇంతెజార్ గంజ్ పోలీసులు కోరారు. ఈ మేర కకు ఆదివారం ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మైక్‌తో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ పండుగ పూట ఇల్లు వదిలి వెళ్లే నగర ప్రజల సంక్షేమం కోసమే తమ ప్రయత్నమని, అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మురళి

గిర్మాజీపేట/కాశీబుగ్గ, అక్టో బర్ 6: వరంగల్ 33వ డివిజన్ శాంతినగర్‌లో ఏర్పాటు చేయ నున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనో త్సవానికి సంబంధించిన కరప త్రాన్ని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. అనం తరం మురళిని ఆహ్వానించారు. అలాగే, కాశీబుగ్గ పద్మనగర్‌లో నిర్వ హించనున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు మౌలిక సదుపా యాలు కల్పించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రా వను కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పర మేశ్వర్, కోశాధికారి గుల్లపల్లి రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు, సిలువేరు శ్రీనివాస్, గోరంటల మనోహర్ పాల్గొన్నారు.

'99 ఏళ్లుగా నిరంతర కృషి'

మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

గిర్మాజీపేట, అక్టోబర్ 6: వ్యక్తిగత నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) 99 ఏళ్లుగా నిరం తరం కృషి చేస్తునదని ఎన్ఐటీ అసి స్టెంట్ ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్‌కు మార్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ 99 సంవ త్సరాలు పూర్తి చేసుకొని వందో సంవత్స రంలోకి అడుగుపెడుతున్నందన ఆర్ఎ స్ఎస్ కార్యకర్తలు కాశీబుగ్గ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద కళాశాలకు చేరుకొని విజయదశమి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నగర సంఘ్ చాలక్ చాదుర్తి ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ప్రమాణస్వీకారం

గిర్మాజీపేట, అక్టోబర్ 6: ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. జిల్లా అధ్యక్షుడి దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గార్ల పాటి నాగేంద్రబాబు, కోశాధికారిగా గందె శ్రీనివాస్‌గుప్తాతోపాటు 250 మంది హంటర్‌రోడ్‌లోని గోల్డెన్ గార్డెన్‌లో వంగేటి అశోక్‌కు మార్ అధ్యక్షతన ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ, మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రేణిగుంట్ల గణేశ్‌గుప్తా, కోశాధికారి కొండ్ల మల్లికార్జున్, ఎరుపుల రామకృష్ణ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షు రాలు ఉప్పల శారద, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న కార్యవర్గం